

# అయస్కాంత ధర్మం

ప్రతాప రవిశంకర్

‘‘మీరిలా రావటం బాగాలేదు. ఇక్కడ ఇంకొన్ని పోర్షన్లు వున్నాయి. అప్పుడప్పుడూ మీరిలా రావటాన్ని వీళ్లంతా ఏమనుకుంటారు? మీరు నా కోసమే వస్తున్నారని వీళ్లందరికీ తెలుసు. నా గురించి కూడా ఆలోచించండి’’.

గుమ్మం దగ్గర నిలబడి అన్నది రేవతి.

అలా మాట్లాడుతుందని కొంచెం కూడా వూహించలేదు. అప్పటికప్పుడు ఏదో ఒక జవాబుచెప్పే పరిస్థితి కూడా కాదు. అందుకని మౌనవ్రతం పట్టిన వాడిలా అక్కడే నిలుచుండిపోయాడు విరూపాక్ష.

ఇద్దరి మధ్యన కొద్దిపాటి దూరం. ఉదయం ఎండలో ఆమె నీడ కొంచెంగా అతడి మీద పడుతోంది.

మళ్లీ ఏమనుకున్నదో ఏమోగానీ–

‘‘పోన్లెండి. వచ్చారుగా... ఈసారికి రండి. లోపలకు వచ్చి కూర్చోండి’’ అంటూ లోపలకు నడిచింది.

బయట చెప్పులు విడిచి అడ్డుతొలగిన ప్రవాహంలా అతడు లోపలకు వెళ్లి గోడ పక్కగా వున్న చెక్క కుర్చీలో కూర్చున్నాడు.

‘‘ఎందుకిలా వచ్చారు? నన్ను కలవాలనా?’’ ఫ్యాను స్విచ్ నొక్కి అడిగింది రేవతి.

''కాదు. ఈ పక్క రోడ్డులో ఒక ఫ్రెండును కల వాలని'' కొంచెం నంగిగా అన్నాడు.

''కలిశారా?''

''లేదు. అతను ఇంట్లో లేడు. మళ్లీవెళ్లాలి''.

అతను నిజం చెబుతున్నాడా? అబద్ధం చెబు తున్నాడా? అని తెలుసు కోవటానికన్నట్టు కొంచెం క్యూరియస్‌గా అతడి కళ్లల్లోకి చూసింది.

ఏ భావమూ కనపడలేదు.

అతను నిజంగా అమాయకుడయినా అయి వుండాలి. లేకపోతే గొప్ప నటుడయినా అయి వుండాలి.

ఇలా అనుకుని ''గుమ్మం దగ్గర నిలబెట్టి అలా అన్నానని మీకు కోపం వచ్చిందా?'' చాలా సౌమ్యంగా అడిగింది.

''అదే తెలియటం లేదు'' అన్నాడతను చాలా ఈజీగా.

''అంటే?'' అశ్చర్యంగా అడిగింది.

''నిజానికి మీరన్న మాటలకు ఎవరికయినా కోపం వస్తుంది. నాక్కూడా రావాలి... కాని కోపం వచ్చిందో రాలేదో తెలియటం లేదు'' అని చెప్పాడు.

ఆమె విరగబడి నవ్వింది.

కొంతసేపటికి నవ్వటం ఆపి ''కోపం వచ్చిన విషయం కూడా మీకు తెలీదా?'' అనడిగింది.

''నిజంగా తెలీదు. కోపం వస్తే దాని తాలూకు రియాక్షన్ నాలో వుండాలి కదా... అదేం లేదు''.

''ఇంతకీ నా మాటలకు మీకు కోపం ఎందుకు రాలేదో చెబుతారా?''

''మీరన్న మాటల్లో నిజం వుంది కాబట్టి.''

అతడు ఆమెకు అర్థం కాలేదు. అర్థం కాని వ్యక్తిని చూసినట్టు అతడిని చూసింది.

''ఇంకేమయినా అడగాలా?'' అడిగాడతను.

''కాఫీ ఇవ్వమంటారా?'' అప్పుడే గుర్తుకు వచ్చినట్టు అడిగింది రేవతి.

''వచ్చినప్పటినించీ ఎదురు చూస్తున్నాను''

ఇప్పుడే వస్తానని వంటగదిలోకి వెళ్లింది.

విరూపాక్ష గాలికి ఎగురుతున్న వాకిలి కర్టెన్‌ని చూస్తూ కూర్చున్నాడు.

కొంతసేపటికి ఆమె కాఫీ తీసుకువచ్చింది. అతడు ఆత్రంగా కప్పును అందుకున్నాడు.

అతడు కాఫీ తాగుతున్నప్పుడు–

''ఏమిటీ ఈరోజు డిఫరెంటుగా కనపడుతు న్నారు? మొదటిసారి పెళ్లి చూపులకు వెళుతున్న వాడిలా'' అన్నది చిన్నగా నవ్వుతూ–

''మీ కోసమేనండీ... మీ దగ్గరకు వస్తున్నాను కదా... కొంచెం అందంగా కనపడాలనీ. ఐనా ఆది వారం నాడు ముస్తాబు చేసుకోటానికి బోలెడంత తీరిక'' అన్నాడు.

''మీనుంచి ఏదో పరిమళం వస్తోంది''.

''అవును. ఆహ్లాదంగా వుండడం కోసం పెర్ ఫ్యూమ్ స్ప్రే చేసుకున్నాను. బావుందా? మీకు నచ్చిందా?'' ఆత్రంగా అడిగాడు.

''చాలా బావుంది''

''థాంక్యూ... నిన్ననే మీ ఫ్రెండు షాపులో కొన్నాను. మీక్కూడా ఒకటి కొని ఇస్తాను'' అన్నా డతను.

''కానీ ఒక షరతు''

''అదేమిటో చెప్పండి''

''ఆ స్ప్రే బాటిలుకు నేను డబ్బులిస్తాను''

''వద్దులెండి. మీ కోసం నేను ఆ మాత్రం చెయ్యలేనా?'' అన్నాడతను కాఫీ తాగటం ముగించి.

''నా కోసం మీరు ఆ మాత్రమయినా ఎందుకు చెయ్యాలి?'' వెంటనే అడిగింది రేవతి ముందే ప్రిపేరయినట్టు.


''ఎందుకో తెలీదు. వయసులో వున్న ఒక అమ్మాయి ముందు అలా అంటే కొంచెం ఘనంగా వుంటుందని అలా అన్నాను. మీరు డబ్బులిస్తే ఇప్పుడే తీసుకుంటాను''

మిమ్మల్ని చూసి మీతో మాట్లాడటానికి మీ ఇంటికి వచ్చాను. ఇది నిజం'' అన్నాడతను.

రేవతి మళ్లీ ఆశ్చర్యపడింది.

''ఇంకో విషయం కూడా చెప్పి మీరు తేలిగ్గా నిట్టూర్చేలా చేస్తాను. ఇంకోసారి ఎప్పుడూ నేను మీ ఇంటికిరాను. నన్ను నమ్మండి. మంచయినా, చెడయినా అనుకున్నది అనుకున్నట్టు చేసే శక్తి నాకుంది. కానీ ఎక్కడో ఒకచోట మిమ్మల్ని కలిసి మాట్లాడతాను. ఇది కూడా నిజం'' అని చెప్పి విరూపాక్ష పెద్దపెద్ద అంగలతో ఆ ఇంట్లో నించి బయటకు వెళ్లాడు.రేవతిలో చిత్రమైన భావం కది లింది.రాత్రి పూట డాబా మీద పడుకుని పౌర్ణమి నాటి చంద్రుడిని చూస్తున్నప్పుడు హఠాత్తుగా నల్లని మబ్బుతునక అడ్డు వచ్చినట్టుగా–

ఆ రాత్రి విరూపాక్ష గురించిన ఆలోచనలు ఆమెను నిద్రకు దూరం చేశాయి. తను అతడిని ప్రేమిస్తోందా? అనే సందేహం కలిగింది. తన సందేహంలో కొంత నిజమున్నట్టు అనిపించింది.




ఈసారి ఆమె అరమరికలు లేకుండా పగల బడి నవ్వింది.

''ఎందుకలా నవ్వుతారు?'' అడిగాడు.

''మీ మాటలకు. మీకు కొన్నిరకాల మాట లను లోపల దాచుకోవటం కూడా తెలీదా? మీ మాటలు వింటుంటే టైము తెలీడం లేదు'' అన్నది రేవతి నవ్వును కొనసాగిస్తూ.

''కానీ నాకు తెలుస్తోంది'' అని విరూపాక్ష కుర్చీలోనించి లేచి నిల్చున్నాడు.

''వెళుతున్నారా?'' అడిగింది రేవతి.

''రిలీఫ్‌గా అడిగారా?''

''కాదు. భారంగా అడిగాను'' అన్నది.

ఈసారి విరూపాక్ష నవ్వాడు.

''అవును వెళుతున్నాను. వెళ్లేముందు ఒక నిజం చెబుతాను. ఈ దరి దాపుల్లో నాకు ఫ్రెండంటూ ఎవరూ లేరు. కేవలం మీ కోసం,

ఐనా ప్రయోజనం ఏమిటి?

పెళ్లయిన అతడిని తను మళ్లీ పెళ్లి చేసుకోగ లదా? అతనే చెప్పాడు తనకు పెళ్లయ్యిందని ఒక సారి.

అతడు తిరిగి కనపడే వరకూ అతడి గురించి ఆలోచిస్తూనే వుంది. ఐదు రోజుల తర్వాత ఒక నాటి సాయంత్రం అతడు కనిపించాడు.

ఆఫీసునుంచి ఇంటికి బయల్దేరి బస్సుకోసం బస్టాపు దగ్గర నిలుచుంది. ఎదురుగా వున్న ఫ్యాన్సీ షాపులో ఏదో కొంటూ కనిపించాడు విరూపాక్ష.

బయటకు రాగానే ముందు తనే పలకరిం చింది.

''ఏదో కొన్నారనుకుంటాను''.

''అవునండీ. మా ఫ్రెండు చెల్లెలి పెళ్లికి గిఫ్టు కొన్నాను. ఇది మా ఫ్రెండు షాపు. నా క్లాసు

మేటు, క్లోజు ఫ్రెండు. మధ్యలో చదువు మానేసి బిజినెస్‌లోకి దిగిపోయాడు. వాడి పేరు బుల్లిగాడు. అది నిక్ నేమ్ లెండి. అసలు పేరు సుధాకర్'' అని చెప్పాడు.

ఇంతలో బస్సొస్తూ కనపడింది.

''మీతో నేనూ వస్తున్నాను'' అన్నాడతను.

''మా ఇంటికి రానని మాటిచ్చారు'' గుర్తు చేసింది.

అతడు తేలిగ్గా నవ్వి ''మేం సూర్యవంశపు రాజులం అవకపోవచ్చు. కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే సంస్కారం వుంది. మీ స్టాపులో దిగి ఎదురుగా వచ్చే బస్సులో తిరిగి వెళతాను'' అని రేవతితో పాటు అతను కూడా బస్సెక్కాడు.

చెప్పినట్టుగానే విరూపాక్ష ఆమెతో పాటు దిగి ఎదురొచ్చిన బస్సులో వెళ్లిపోయాడు.

విరూపాక్ష ఆమెకు ఒక అర్థం కాని మనిషిలా అగుపించాడు. అతడు తన నించి ఏం ఆశిస్తున్నాడు? ప్రేమనా? తననా? మరేమిటి? కానీ అతడి బిహేవియర్ చాలా డీసెంట్‌గా, హుందాగా వుంటున్నది. ఎప్పుడూ చొరవ తీసుకోలేదు. వెకిలిగా ప్రవర్తించలేదు.

ఒకోసారి తన ఆఫీసుకు ఏదో పనుండి వచ్చినప్పుడు తనకు పరిచయం అయినాడు. అలా తెలిసినవాడు అంచెలంచెలుగా తనని కలుసుకుంటున్నాడు. అతడి మాటల్లో విపరీతమయిన అర్థాలు ఎప్పుడూ కనపడలేదు. ఎందుకోసం ఇదంతా?తెలుసుకోవాలి. అతడికి పెళ్లవకుండా వుంటే బాగుండేది. బలవంత పెట్టయినా అతడిని పెళ్లి చేసుకునేది.

ఇలా ఆలోచించిన రేవతి మర్నాడు ఆఫీసుకు వెళ్లినప్పుడు బస్టాపు ఎదురుగా వున్న అతడి ఫ్రెండు ఫ్యాన్సీ షాపులోకి వెళ్లింది. షాపులో జనం లేరు. బుల్లిగాడున్నాడు.

తనని పరిచయం చేసుకుని అతడితో సంభాషణ మొదలు పెట్టింది.

''అతడిని అడగలేదు. మీ ఫ్రెండు విరూపాక్షకు ఎంతమంది పిల్లలు?'' అనడిగింది.

అతడు పెద్దగా నవ్వి ''ఇంకా పెళ్లికాని వాడికి పిల్లలా?'' అన్నాడు.

షాక్!!

బయటికి వచ్చింది.

విరూపాక్ష అబద్ధం చెప్పాడు. ఎందుకో తెలుసుకోవాలి.

ఆ మర్నాడు విరూపాక్ష ఓ పార్కుముందు కనిపించాడు.

అతడిని పార్కులోకి తీసుకు వెళ్లింది.

''ఎందుకో నాకు మీ భార్యను చూడాలని అనిపిస్తోంది. ఒకసారి మీ ఇంటికి తీసుకువెళతారా? పరిచయం చేసుకుంటాను'' అన్నది రేవతి ఎటువంటి ఉపోద్ఘాతం లేకుండా.

''ఐతే నిజం తెలిసిపోయిందన్న మాట'' అని నవ్వేడు.''మీ అబద్ధానికి కారణం చెబుతారా?'' అడిగింది.

''వెరీ సింపుల్ రేవతిగారూ.... ముందుగా మీకు అయస్కాంతం గురించి చెబుతాను. అయస్కాంతానికి ఆకర్షించే ధర్మం వుంది కదా... అలాగని అన్నింటినీ ఆకర్షించదు. కొన్నింటిని మాత్రమే ఆకర్షిస్తుంది. మనిషి మనసు కూడా అయస్కాంతం లాంటిదే. కొందరిని ఇష్టపడుతుంది. కొందరిని ఇష్టపడదు. మొదటిసారి మిమ్మల్ని చూసినప్పుడు మీ మీద ఇష్టం కలిగింది. మీ రూపం, మాటలు, మీ చిరునవ్వు ఇవన్నీ చూసి మీరు నాకు ఎంత కాలంగానో పరిచయమున్నట్టు, బెరుకు ఫీలింగ్ లేని ఒక ఆత్మీయతాభావం కలిగింది. పదేపదే మిమ్మల్ని చూడాలని, మీతో మాట్లాడాలని అనిపించేది. అందుకే మిమ్మల్ని తరచూ కలుసుకున్నాను. నేను సరిగా ఎక్స్‌ప్లెయిన్ చేసి వుండలేక పోవచ్చు. ఇంకెవర్నిచూసినా నాకు ఈ ఫీలింగ్ కలగలేదు''.

''చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది'' మధ్యలో అన్నది రేవతి.

''అవునా? ఇంకా వినండి. ఒక పెళ్లికాని అమ్మాయి నన్ను చేసుకోవటానికి అంగీకరించే అర్హతలన్నీ నాకున్నాయి. మిమ్మల్ని పెళ్లి చేసుకుని ఎప్పటికీ మీతోనే వుండొచ్చు. కానీ పెళ్లితో ఎలా స్థానం మారిపోతుంది. మీ మీద నాకు కొన్ని కొత్త అధికారాలు సంక్రమిస్తాయి. మీ మీద నాకు శారీరకమయిన కోరికలేదు. కేవలం మిమ్మల్ని చూడడం, మీతో మాట్లాడటమే నేను కోరుకునేది. పెళ్లయితే ఇవన్నీ కుదరవు. మీ మీద నాకున్న ఫీలింగ్స్ పెళ్లి వల్ల మారిపోవటం నాకిష్టం లేదు. అందువల్ల మన మధ్య పెళ్లి ప్రసక్తి రాకుండా వుండేందుకు, పెళ్లి గురించి మీ వైపునుంచి వొత్తిడి లేకుండా ఉండటానికి నాకు పెళ్లయ్యిందని మీతో అబద్ధం చెప్పాను'' అన్నాడతడు.''ఈ నిమిషం నుంచీ మనిద్దరం మంచి స్నేహితులం'' అన్నది రేవతి అతడి చేతిని ఆప్యాయంగా నొక్కి.''ధన్యవాద గళ్'' అన్నాడతను.

''మధ్యలో ఈ గళ్ యేమిటి?'' అన్నది రేవతి.

''కన్నడంలో ధన్యవాదాలు చెప్పానులెండి. కన్నడంలో నాకు ఈ ఒక్క పదమే తెలుసు. ఇప్పటికి దాన్ని ఉపయోగించే అవకాశం వచ్చింది'' అన్నాడు విరూపాక్ష.

రేవతి నవ్వి ''మీరు చెప్పిన అయస్కాంత ధర్మం కొంత నాలో కూడా వుండి వుంటుంది. అందుకేనేమో మిమ్మల్ని మా ఇంటికి రావొద్దని చెప్పి కూడా మళ్లీ మిమ్మల్ని లోపలకు పిలిచి కాఫీ ఇచ్చాను'' అన్నది.

''అదే తెలీటం లేదు''.

మళ్లీ విరగబడి నవ్వింది రేవతి.

*

రచయిత సెల్ నెం:99858 57682



## ఆ ఇద్దరూ కొట్టుకున్నారు...!

చేతులతో కాదులెండి! మాటలతోనే... ఇంతకీ ఆ ఇద్దరూ ఎవరంటే...ఇద్దరూ సెక్సీ హీరోయిన్లే! ఒకరు సీనియర్ హీరోయిన్ అయితే, మరొకరు ఇప్పుడిప్పుడే పరిశ్రమలో నిలదొక్కుకుంటున్న హీరోయిన్. అదే ఒకరు ప్రియమణి, మరొకరు విమలా రామన్!

విజయ్ దర్శకత్వంలో వీరిద్దరూ ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో సుమంత్, ప్రియమణి హీరోహీరోయిన్లుగా చేస్తున్నారు. అందులో సుమంత్, ప్రియమణిలు తెగ ప్రేమించేసుకొని, పెళ్ళికూడా చేసుకోబోతున్నారట(సినిమా వరకు మాత్రమే)! సినిమా సగానికి పైగా అయిపోయిన తరువాత రెండవ హీరోయిన్‌గా విమలా రామన్ ఎంటర్ అవుతుంది. అప్పటిదాకా సాఫీగా సాగిన సినిమా విమలా రామన్ ఎంట్రన్స్‌తో చిక్కుల్లో పడుతుందని అంటున్నారు. ఎందుకో తెలియదు గానీ, సినిమా క్లైమాక్స్‌ని మార్చమని విమలా రామన్ పట్టుపట్టిందట! అది మార్చడం కుదరదని డైరక్టర్‌కి బదులు ప్రియమణి ఘాటుగా సమాధానం చెప్పిందట! దాంతో ఇద్దరు ముద్దుగుమ్మలకీ మధ్య కొద్దిసేపు వాగ్యుద్ధం జరిగిందట. డైరక్టర్ జోక్యంతో అప్పటికప్పుడు గొడవ సద్దుమణిగినా, ఇప్పుడు ఆ ఇద్దరూ ఒకరిని చూసి మరొకరు కారాలు మిరియాలు నూరుకుంటున్నారట! ఇద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోందని పలువురు అంటున్నారు.